# బాసిణి ... ప్రసాద్

**జనార్దనం తన మేనేజరుకేసి చూసి తలదించుకున్నాడు. 'అరగంటైనా తిట్టడానికి ఈవిడకు అలుపు రావటంలేదు. వినడానికి తనకు అలుపు వస్తోంది కానీ' అనుకున్నాడు. అసలే బ్రహ్మచారిణి, పురుషద్వేషిణి. అందునా తనపై మోపిన నేరం-ఈవ్‌టీజింగ్. ఇక రెచ్చిపోక ఏం చేస్తుంది? ఆవిడ మేనేజరు, సర్వాధికారిణి. ఉద్యోగాలు నిలపగలదు, పీకగలదన్న పొగరు వేరే. తను చూస్తే టెంపరరీ క్లర్క్. ఆ అలుసు చూసుకునే కమల ఫిర్యాదుచేయడం, దానికి ఈవిడ లోకంలో యావత్తు ఆడాళ్ల మానమర్యాదలూ కాపాడడానికి కంకణం కట్టుకున్న సేనాపతిలా తనను దండించడం. ఖర్మ!**

"నువ్వు ఆఫీసులో చేరిన దగ్గర్నుంచి చూస్తున్నాను. ఆడాళ్లమీద కామెంట్స్ చేయడం, దొంగచూపులు చూడడం, వెకిలివేషాలు వేయడం ... పోన్లే, కుర్రతనం అనుకుని ఊరుకుంటున్నాను. ఇక ఇప్పుడు శ్రుతి మించింది. సాటి కొలీగ్‌ను కావాలని గుద్దేస్తావా? హౌ డేర్ యూ డూ ద ట్?" ఆవిడ కోపం ఇంకా పెరిగిపోతోంది.

సత్యభామ అని తల్లిదండ్రులు పేరెందుకు పెట్టారోకానీ ఈవిడ కోపంలోకూడా అందంగావుంది అనుకున్నాడు జనార్దనం. వయస్సు ముప్పైదాటినా అలా అనిపించదు. మంచి పర్సనాలిటీ. ఆ బింకం, పొంకం, ఆ సొగసు-అన్నీ బాగుంటాయి. కానీ స్వభావం చూస్తే రాక్షసి. మగాళ్లని చూస్తే మండిపడుతుంది. భగ్నప్రేమికురాలుకాదుట. అసలు మగాణ్ని దగ్గరకే రానివ్వలేదట. వాళ్ల నాన్న తాగుబోతో, తిరుగుబోతో అయివుంటాడు. అందువల్ల అందరు మగాళ్లూ ఇంతే అనుకుంటూంది కాబోలు. ఆడా, మగా సరదాగా మాట్లాడుకుంటూన్నా ఒప్పుకోదు. అందుకే లంకిణి, శంకిణి లిస్టులో బాస్-ఇణి కూడా చేర్చి ఈవిడకి నిక్‌నేమ్‌గా పెట్టాడు. స్టాఫ్ అంతటికీ ఆ పేరు నచ్చి అదే చెలామణిలోకి వచ్చేసింది. కమలకూడా ఈ రోజంటే వచ్చి ఫిర్యాదు చేసిందికానీ, నిన్నటిదాకా ఆమెకూడా ఈవిణ్ని 'బాసిణి' అంటూ ఈసడించడంలేదూ?

కమలకూడా నిన్నటిదాకా తనతో కూచుని కబుర్లు చెప్పినదే. నోటి దురదకొద్దీ తను అన్నమాటవల్ల ఆమెకంత కోపం వచ్చింది. ఎప్పుడూ పేడెడ్‌వి వేసుకొచ్చేదన్న విషయం తనకేం తెలుసు? మిర్రిమిర్రి చూసేవాడు. ఆమెకూడా సంతోషించేది. నిన్న మామూలువి వేసుకొచ్చింది. తను డిజప్పాయింట్ అయ్యేడు. అయినవాడు ఊరుకోక పక్కసీటు రవితో కమలను సూచిస్తూ "ఆల్ మై హోప్స్ ఆర్ ఫ్లాటెన్డ్, యార్" అన్నాడు.

కమల గ్రహించుకుంది. అసలే తనమొహంమీద నిరాశ కొట్టవచ్చినట్టు కనబడుతోంది. దానికితోడు తన కామెంట్స్ ఒకటి. వెళ్లి వేరేలా కంప్లెయింట్ చేసేసింది. ఇక ఈవిడకు సందు దొరికింది తన ఉద్యోగం పీకేయడానికి.

"నువ్వు రికార్డ్స్ రూం దగ్గర కాపేసి కమల వస్తూంటే కావాలని వెళ్లి గుద్దేసేవని ఆమె అంటోంది. ఉద్యోగంలో కన్‌ఫమ్ కాకుండానే నువ్వు ఇలా బిహేవ్ చేస్తూంటే నీ ఉద్యోగం నిలుస్తుందనే అనుకుంటున్నావా?"

ఈ విషయం గురించి ఇప్పటికి ఇరవైసార్లు జనార్దనం సంజాయిషీ ఇచ్చుకున్నాడు తనేపాపం ఎరగనని. ఇప్పుడింక అసలు కారణం చెప్పేస్తే మంచిదనిపించింది. ఉద్యోగం పోవడం ఖాయమని అతనికీ అనిపిస్తోంది.

'మేడమ్, నిజం చెప్పేస్తున్నాను. కమలగారు అబద్ధం చెబుతున్నారు. అసలు సంగతేమిటంటే నేను నోటిదురుసుకొద్దీ నిన్న ఆవిణ్ని ఉద్దేశించి 'మై హోప్స్ ఆర్ ఫ్లాటెన్డ్' అని వ్యాఖ్యానించడంతో అఫెండ్‌అయి ఆవిడ ఈ రకంగా తప్పుడు ఫిర్యాదు చేస్తోంది...''

సత్యభామ ఒక్కసారి అర్థంకానట్టు మొహం చిట్లించి కమల డ్రెస్సు సంగతి గుర్తుకు తెచ్చుకుంది. ఆమెకూ స్ఫురించింది దానిలో అర్థం. తనుకూడా మార్పు గమనించింది. కాబట్టి ఆ కామెంట్‌లో చమత్కారానికి ఆమె పెదాలపై చిరునవ్వు మొలిచింది. కుర్రాడు అందగాడేకాక మంచి చమత్కారే అనుకుంది. కానీ జనార్దనం అదేమీ గుర్తించకుండా తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడు-

"మీరు అది నమ్మేసి నా ఉద్యోగం ఊడబెరకడానికి సిద్ధపడుతున్నారు. మనస్సులో ఆల్ రెడీ నిశ్చయించేసుకున్నారు. మీరు చేసేది కరెక్టేనని మిమ్మల్ని మీరు నమ్మించుకోవడానికే నాతో ఇంతసేపు మాట్లాడుతున్నారు...'' అని ఆవేశంగా చెప్పేసి ఆమె మొహంకేసి చూశాడు.

సత్యభామ మొహంమీద విజయగర్వం కనబడింది. "ఏ పాపమూ ఎరగనని ఇప్పటివరకూ బుకాయిస్తున్నవాడివి, ఇంతదాకా ఒప్పుకున్నావుగా! కాస్సేపాగితే అదీ ఒప్పుకుంటావు. ఇప్పటిదాకా నేను ప్రస్తావించలేదు. కానీ ఢీకొట్టడమేకాక ఛాతీమీద చేతులేసి ఒత్తేశావని చెప్తోందామె.''

ఈ కొత్త ఆరోపణతో జనార్దనం మండిపోయేడు. "అదేనండీ మీతో వచ్చిన ఇబ్బంది! నిజం ఒప్పుకున్నా మీరు నమ్మరు. ఏంటండీ ఒత్తడం? అక్కడేముందని? ... మీలావుంటే తెగించినా లాభంవుందికానీ...'' అన్నాడు విసురుగా.

సత్యభామ చటుక్కున తన భారీవక్షంకేసి చూసుకొని పైట సర్దుకుంది. ఒక్కక్షణం గర్వంగా అనిపించినా, తమాయించుకుని కోపం తెచ్చుకుని, "ఉంటే... ఉంటే మాత్రం అలా... చేస్తావా? ఆఫీసన్నాక డెకొరమ్... మర్యాదా, పద్ధతీ.. ఉండనక్కర్లేదా?''

"ఉన్నవిషయం చెబితే మీరలా అర్థంతీస్తే ఎలా? నేను మిస్‌బిహేవ్ చేసేందుకు తగినంత కారణం లేదని వాదిస్తూంటే...''

".. కారణం వుంటే చేస్తావనేగా అర్థం? నాకిలా వుందికాబట్టి నాతోటీ అలాగే

ప్రవర్తిస్తావా?" అందామె కోపం తారస్థాయినంటగా.

"ప్రవర్తించాలనివున్నా మీకింది ఉద్యోగిని కాబట్టి అలా చెయ్యలేను. ఈ ఉద్యోగంలో లేకుండా బయటవ్యక్తిగా వుండివుంటే మీరు కనబడితే నలిపిపారేయడం ఖాయం! అంత పిచ్చెక్కించేస్తున్నారు!"

ఆమెకు ఒళ్లు తెలియని కోపం వచ్చింది. "నీ ఉద్యోగం తీసేసేను పో! నీకూ, ఈ కంపెనీకీ ఇక సంబంధం లేదు, పో!" అని అరిచింది.

అతను ఒక్కసారి నివ్వెరపోయాడు. అంతలోనే పుంజుకున్నాడు. "అ యితే ఇక ఆఫీసు డెకొరమ్ ప్రసక్తేలేదు. పోయిన ఉద్యోగం ఎలాగూ పోయింది. నేను అన్నంతపనీ చేసితీరతాను!" అంటూ ఒక్కఅంగలో ఆమె ను చేరాడు. గుండెలకు హత్తుకుంటూనే చెయ్యి పోనిచ్చాడు. ఎన్నాళ్లనుంచో కన్నకలల్ని పండించుకున్నాడు.

ఎదురుచూడని ఈ దాడికి ఆమె.. ఆమె శరీరం.. రెండు నిమిషాల్లోనే లొంగిపోయి, ఆక్రమణదారునితో సహకరించింది. అయిదు నిమిషాల తర్వాత ఆమె వివేకం మేలుకుంది. "ఇవన్నీ ఇక్కడ కాదు! సాయంత్రం ఇంటికిరా!" అంది.

మర్నాడు ఆమె జనార్దనాన్ని ఉద్యోగంలో పునర్నియామకం చేసిందని ఊహిస్తే పొరపాటు. కాబోయే భర్త తనకు జూనియర్‌గా వుండడం ఏ స్త్రీ హర్షిస్తుంది? ■

